ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 8-04-2026 పేజీలు : 16

జూలపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలపై కలెక్టర్

## ఆకస్మిక తనిఖీలు



- ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందేలా పని చేయాలి
- విద్య, ఆరోగ్యం, రెవెన్యూ సేవల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

8 పేజీలో...

## వెల్దండలో టిప్పర్‌తో గుద్ది వ్యక్తి హత్య

- ప్రమాదంగా చిత్రీకరణ...
- పథకం ప్రకారం హత్య
- కేసును ఛేదించిన వెల్దండ పోలీసులు...
- ఆరుగురు అరెస్ట్



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 ఏప్రిల్ 2026: వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో 04-04-2026న నమోదైన అనుమానాస్పద మృతి కేసును పోలీసులు హత్యగా నిర్ధారించి ఛేదించారు. రుద్రాక్షల మహేష్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందగా, మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించారు. అయితే దర్యాప్తులో భూమి, ఆస్తి, పందుల పెంపకం వ్యవహారాలకు సంబంధించిన పాత వివాదాలే ఈ హత్యకు కారణమని తేలింది. వెల్దండ ఎస్ఐ శ్రీ కురుమూర్తి ఘటన స్థలమైన పోతేపల్లి మట్టి రోడ్డుకు చేరుకుని పరిశీలించగా, రెడ్ కలర్ మారుతి జెన్ కారును టిప్పర్‌తో ఢీకొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. దరఖాస్తు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సీఐ శ్రీ రఘువీర్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు. నిందితులను 07-04-2026 ఉదయం సుమారు 6:30 గంటలకు తిమ్మరాసిపల్లి గ్రామ శివారులోని పందుల షెడ్డు వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

స్వాధీనం వివరాలు:
టిప్పర్ వాహనం (టూ 12ఖదీ 0018), హ్యుందాయ్ ఆస్టా ఐ20 కారు (ట్రూ-29-దీూ-0260), అలాగే నిందితులకు చెందిన 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

కేసు వివరాలు:
ఈ కేసులో ూ1 రుద్రాక్షల కృష్ణయ్య, ూ2 మానుపాటి పవన్, ూ3 మానుపాటి శివ, ూ4 మానుపాటి అన్వేష్, ూ5 (కుటుంబ సభ్యుడు) మరియు ూ6 బురాన్ (టిప్పర్ డ్రైవర్)లు కలిసి మృతుడు మహేష్‌పై పగ పెంచుకుని హత్యకు కుట్ర పన్నారు. ఉమ్మడి ఆస్తి వివాదాలు, పందుల

2 పేజీలో...

## పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండ

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- కుత్బుల్లాపూర్‌లో లబ్దిదారులకు కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మంతన్న చేతుల మీదుగా అందజేత
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు

15 పేజీలో...

రైతులు దళారులను నమ్మి

## మోసపోవద్దు

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

చిట్యాల ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర); రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు.చిట్యాల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ప్రకారం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యమును కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పట్టాను

14 పేజీలో...

## బీసీ సర్పంచులకు ఘన సన్మానం

- ఐక్యతతో హక్కుల సాధనకు పిలుపు
- 42శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేయాలి
- మన ఆలోచన సాధనసమితి వ్యవస్థాపకులు నర్సింగ రావు



షాబాద్, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం, బి సి హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ఆలోచన సాధనసమితి వ్యవస్థాపకులు,అధ్యక్షులు నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన

12 పేజీలో...

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నేర

## సమీక్షా సమావేశం

- నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు
- సీపీ అంబర్ కిషోర్ ఝా.

8 పేజీలో...



## ఆరోగ్యమే మహాభాగ్యం....

- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమం
- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు,ప్రజలు వినియోగించాలి.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్

12 పేజీలో...

# సాక్షి రిపోర్టర్ కు గాయాలు, పరామర్శించిన నాయకులు



మాడుగుల, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర) మాడుగుల మండల సాక్షి రిపోర్టర్ హాఫిజ్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హాఫిజ్ ను పరామర్శించారు. బాగోగులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# వేసవికాలంలో ప్రజలకు సకాలంలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తాం

## -చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్



తొర్రూర్ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) తొర్రూర్ పట్టణ ప్రాంత ప్రజలకు వేసవికాలంలో తాగునీరుసమస్యలేకుండాచూస్తామనీమంగళవారం16వ వార్డులో చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, కౌన్సిలర్ బద్రీనాథ్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్ కమిషనర్ వ క్కల శ్యాంసుందర్ తో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను ప్రజలనుఅడిగితెలుసుకున్నారు. ప్రజలతో చైర్మన్ మాట్లాడుతూ వార్డులోతాగునీటి సరఫరా వీధి దీపాలు పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉందని ఈప్రధాన అంశాలపై ప్రజల అభిప్రాయాలు స్వీకరించారు. తదుపరివేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తాగునీరు నిరంతరం అందేలాపారిశుద్ధ్య పనులు పూర్తి స్థాయిలో జరగేలావీధి దీపాలు సమయానికి వెలిగేలాతగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డుల్లో సేవలు మరింతమెరుగుపరచాలనిసూచించారు. కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దండలో టిప్పర్‌తో గుద్ది వ్యక్తి హత్య

షెడ్డు సమస్యలు, పాత కేసులు ఈ ఘటనకు ప్రధాన కారణాలుగా పోలీసులు పేర్కొన్నారు.

కుటుంబంలో పందుల షెడ్డు స్థానం మార్పు, భూమి రిజిస్ట్రేషన్, పందుల దొంగతనం కేసులు వంటి అంశాలపై తరచూ గొడవలు జరిగాయి. మహేష్ ఈ విషయాల్లో నిందితులకు వ్యతిరేకంగా వ్యవహరించడంతో విభేదాలు మరింత తీవ్రమయ్యాయి.

పథకం ప్రకారం 03-04-2026న నిందితులు మహేష్‌ను కల్వకుర్తి నుంచి వెల్దండకు రప్పించి, అతను తన కారులో వెళ్తుండగా టిప్పర్‌తో ఢీకొట్టారు. ప్రమాదంలో గాయపడిన మహేష్ ఇంకా ప్రాణాలతో ఉండగా, బురాన్ కాళ్లు పట్టుకోగా, అన్వేష్ మరియు శివ అతని తల, ముఖంపై దాడి చేసి హతమార్చారు. అనంతరం టిప్పర్‌ను అక్కడే వదిలి పరారయ్యారు.

ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, డీఎస్పీ ఎస్. వెంకట్ రెడ్డి అభినందించారు.

# రిటైర్డ్ సిఆర్పీఎఫ్ డిఎస్పి ఖుత్బొద్దీన్ మృతి చాలా బాధాకరం

## - గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి

కుకునూరుపల్లి, ఏప్రిల్ 07, విజన్ ఆంధ్ర : సిఆర్పిఎఫ్ డిఎస్పీ మొహమ్మద్ ఖుత్బొద్దీన్ అకాల మరణం బాధాకరమని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. గత కొంతకాలం నుండి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ప్రతాప రెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పుష్ప గుచ్చంతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు. కుత్బుద్దీన్ సిఆర్పీఎ ఫ్ డీఎస్పీగా భారతదేశ సైన్యంలో పనిచేసి దేశానికి ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఆ బిల్లును ఢిల్లీ నుండి స్పెషల్ ఫ్లైట్లో రాష్ట్రానికి తీసుకువచ్చే క్రమంలో స్పెషల్ ఆఫీసర్ గా కుత్బుద్దీన్ పనిచేయడం జరిగిందన్నారు. తెలంగాణ బిల్లు తెలంగాణ సచివాలయానికి తీసుకువచ్చిన స్పెషల్ సిఆర్పిఎఫ్ ఆఫీసర్ కుత్బుద్దీన్ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కుత్బుద్దీన్ ని గౌరవించి సన్మానం చేయడం జరిగిందన్నారు. భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి కుత్బుద్దీన్ చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. కుత్బుద్దీన్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలన్నారు. సిఆర్పిఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ అధికారులు కూడా ఆయన పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిప్క అమరేందర్, అహ్మద్, సంపత్ తదితరులున్నారు.

# నాణెం మింగిన బాలుడిని కాపాడిన డాక్టర్ జగదీష్ మణికంఠ



కందనూలు, ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) ఓ బాలుడు ఆడుకుంటూ పొరపాటున ఐదు రూపాయల నాణెం మింగాడు అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు వివరాల్లోకి వెళితే కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ గ్రామానికి చెందిన శరత్ కుమార్ అనే బాలుడు ఊహించని విధంగా ఐదు రూపాయల నాణెం మింగాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు వెంటనే బాలుని నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీ మణికంఠ మల్టీ స్పెషాలిటీ గ్యాస్ట్రో ఆసుపత్రికి తరలించారు, అక్కడి వైద్యుడు డాక్టర్ జగదీష్ మణికంఠ బాలుడిని పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చికిత్సలు నిర్వహించి నాణెం ను బయటికి తీసి బాలుడిని సురక్షితంగా కాపాడారు,తల్లిదండ్రులు వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే రాజేష్ అన్నకు ఘన స్వాగతం



తెలకపల్లి, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డికి మహిళలు ఘనంగా స్వాగతం పలికారు మండలంలోని పెద్దూరు గ్రామంలో సోమవారం 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావడంతో ఎమ్మెల్యే లబ్ధిదారులను గృహప్రవేశం చేయించి పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు,సర్పంచి చక్రవర్తి గౌడ్, మాజీ జెడ్పిటిసిలు, సుమిత్ర, రేవతమ్మ, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సింగరేణి,ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీ కార్యాలయంలో సింగరేణి మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు రూ. 8,81,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ... ప్రవేట్ ఆసుపత్రులలో వైద్య చేయించుకొని సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు సహకారం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ ... ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఈ సహాయం ఎంతో ఉపయోగపడేలా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అవసరమైన వర్గాలకు ప్రజలకు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,ప్రతి అర్హుడికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అజ్మీరా ఉమా నరేష్,వడ్డే సులోచన రంగారావు,వెూతీ వీరస్వామి,ధారావత్ వెంకటేశ్వర్లు,గూగులోత్ కృష్ణవేణి,వీరబాబు దండు ప్రవీణ్,ఉండం రాఘవులు,దరావత్ హేమ, గూగులోత్ వరలక్ష్మీ,కొమ్ము భద్రం,బానోత్ రూప్లా,పొడుగు పెంటయ్య,వార్డ్ మెంబర్ ఆదెర్ల అంజయ్య,మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ పాటి నర్సయ్య,నాయకులు తోగర శ్రీను,జర్పుల ధోనీ,రవీందర్,నాగేశ్వరావు,ఈసం లక్ష్మీ నర్సు,హర్ష నాయక్,రెడ్డబోయిన జగ్గయ్య,గవినీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా



దౌల్తాబాద్ ఏప్రిల్ 07 విజన్ ఆంధ్ర : వికారాబాద్ జిల్లా,దౌల్తాబాద్ మండలం మాజీ జడ్పిటిసి కోట్ల మహిపాల్ ముదిరాజ్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి బి అర్స్ అధికార ప్రతినీది సంతోష్ కుమార్ బాలరాజ్ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ లు శిరీష రమేష్ అశోక్ తోక ఆశప్ప హరి కృష్ణ బిఆర్ఎస్ నాయకులను 4:00గంటలకు అక్రమ అరెస్టు చేసిన పోలీసులు మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో పరిగి నియోజకవర్గం కళాపూర్ రైతులకు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు మద్దతుగా వస్తున్న నేపథ్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు మండల పరిధిలోని మాజీ జెడ్పిటిసి మహిపాల్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులను తరలించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ చేయక, ఎరువులను సకాలంలో అందించకుండా రైతులన్నలను అరిగోసకు గురిచేస్తున్నరు. రేవంత్ రెడ్డి మొన్న అదిలాబాద్ లో ఎవ్వరినీ అక్రమ అరెస్టులు చేస్తలేము అని చెప్తూనే నేడు ఈ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిపై హౌస్ అరెస్టులు, అక్రమఅరెస్టులు చేస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీల గురించి ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులా,మీ తాటాకు చప్పుళ్లకు బి ఆర్అ ఎస్ దిరేది లేదు, బెదిరేది లేదు. మాకు పోరాటాలు, ఉద్యమాలు, కేసులు, జైల్లు అరెస్టులు కొత్త కావు.పోలీసుల బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# నల్ల చెరువు గ్రామంలో మురుగు పరుగు



మాడుగుల, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర) : మాడుగుల మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో మురుగు పరుగై మారుతున్న పట్టించుకునే నాధుడే కరువైనారు. కొత్త పాలకమండలి ఏర్పడినప్పటికీ గ్రామ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సర్పంచ్ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. మురుగు వాసనతో భరించలేక పోతున్నామని కాలనీవాసులు వాపోయారు. దోమల బెడద ఎక్కువైందని చెప్పుకొచ్చారు. మురికి కాలువాలలో మట్టి పరిశుద్ధ కార్మికులు తీయడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామ సర్పంచ్ స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కొత్తగట్టు ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం...

## పోలీసులు గస్తీ నిర్వహించాలి..



విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 7) : కొత్తగట్టు ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలు పడినట్లు గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టి పల్లి మధుసూదన్ మంగళవారం తెలిపారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో భద్రపరిచిన గ్యాస్ సిలిండర్లు 2, వంట సామాగ్రి, గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించారని, కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ఎం మధుసూదన్ తెలిపారు. పోలీసులు గస్తీ నిర్వహించి దొంగతనాలను అరికట్టి చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# పాడి పశువులతో రైతులకు లాభదాయకం...

## సర్పంచ్ రాజేంద్రప్రసాద్..



విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 7) : పాడి పశువులతో రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజక వర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో మొలంగూర్ పశు వైద్య అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాజేంద్రప్రసాద్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల వద్ద ఇంటి వద్ద పాడి పశువులను పెంపకం చేపడితే పాడి పశువుల పెంపకంతో కుటుంబాలకు ఆర్థిక లాభం చేరుతుందని, రైతులు పాడిపశుల పెంపకం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు అన్నారపు సరోజన తిరుపతి, పశు వైద్యాధికారి మాధవరావు, సిబ్బంది, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## ఆహార భద్రత, పీడీఎస్ అమలుపై కీలక చర్చలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 6 ఏప్రిల్ 2026: తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గౌరవనీయ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు ఆనంద్, భారతి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రజలకు నాణ్యమైన ఆహార సరఫరా, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో ధాన్యం మరియు అవసరమైన వస్తువులు అందేలా తీసుకుంటున్న చర్యలను చైర్మన్ గవర్నర్‌కు వివరించారు. రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, అవినీతి నివారణ, డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే అంశాలపై కూడా చర్చించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమిషన్ చేపడుతున్న చర్యలను సభ్యులు వివరించారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని పేర్కొంటూ, కమిషన్ చేస్తున్న సేవలను అభినందించారు.

# ఆరోగ్య శిబిరం విజయవంతం



మాడుగుల, ఏప్రిల్ 7,( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా పాలనలో భాగముగా ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఇర్విన్ ప్రభుత్వ ఆస్పత్రి బృందం చేత ఆరోగ్య శిబిరం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శ స్వప్న, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి సెలవులను విద్యార్థులు ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలి

## -చారకొండ ఎమ్మార్వో ఉమా



చారకొండ,ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర) వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఉమా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ నేడు ఏఐ టెక్నాలజీలో సమాజం దూసుకెళ్తున్న తరుణంలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని వారు కోరారు.కేజీబీవీ చారకొండలోని ఏప్రిల్ 25 నుంచి మే 15 వరకు అనగా 20 రోజులు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరంను విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. . విద్యార్థులలో దాగి ఉన్న కళ నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఒక మంచి అవకాశం ఇస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని ఎమ్మార్వో అన్నారు.పాడుబడ్డ బావుల దగ్గరికి వెళ్లకుండా శిబిరంను ప్రతీ ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని వేసవి సెలవలను వృథా చేసుకోరాదని ప్రణాళికా బద్దంగా సమయాన్ని ఉపయోగించుకోవాలని ముఖ్యంగా సెల్ ఫోన్ వాడకం పట్ల అవగాహన కలిగి ఉండాలని అవసరమైన మేర మాత్రమే ఫోన్ ఉపయోగించాలని వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారు మంచి అవకాశాన్ని కల్పిస్తున్న సందర్భంగా విద్యార్థులందరూ వినియోగించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మార్వో సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి సూగురి శ్రీరామ్,కోఆర్డినేటర్స్ శైలజ,రూప,పాల్గొన్నారు..



## గంభీరావుపేటలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం

గంభీరావుపేట ఏప్రిల్ 7(విజన్ ఆంధ్ర);ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం లో భాగంగా హైరిస్క్ గ్రామాలలో ఎక్రే మరియు జిల్లా వైద్యాధికారిని డాక్టర్. రజిత గారి ఆదేశానుసారం, డాక్టర్. అభినయ్ గారి ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ప్రారంభించారు. 95 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్రే తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గంభీరావుపేట ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,సి హెచ్ ఓ రమేష్, టీబి సూపర్వైసర్స్ మహిపాల్, గంగాధర్, ఎక్రే టెక్నీషియన్ బాలు, మరియు నాయకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, తో పాటు వైద్య సిబ్బంది ఎమ్మెల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జి.వి.ఆర్ జన్మదిన వేడుకలు...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం) ఏప్రిల్ 7 భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జివిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేసినట్లు మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచులు పూదరి రాజు, చింతల లావణ్య శ్రీనివాస్, నేలవేణి మహేష్, మాజీ సర్పంచులు మోత్కూరి సమ్మయ్య, సంజీవరెడ్డి, అనుష శ్రీనివాస్, రంజిత్ రావ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతం

### -వివిధ సంస్థలకు 50 మంది ఎంపిక

అచ్చంపేట ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ) : బల్మూర్ మండలంలోని కొండనాగుల శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ( పీజీ) కళాశాలలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది నిర్మన్ ఆర్గనైజేషన్ సహకారంతో ఐ క్యు ఏసి టి ఎస్ కే సి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది మొత్తం 100మంది అభ్యర్థులు పాల్గొనగా 50 మంది వివిధ సంస్థలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి తెలిపారు విజన్ ఇండియా టాలెంట్ హబ్ టెక్నాలజీస్ సెంట్రో సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగ్ చుట్టూ చిమ్మ చీకటి

### ఐఓసీ బిల్డింగులో పదికి పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి

### ఐఓసీ బిల్డింగ్ నుండి రోడ్డు వరకు వీధి దీపాలు వెలిగేలా చూడాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ భవనాల చుట్టూ సాయంత్రం అయ్యిందంటే చిమ్మ చీకటి ఆలుముకుంటుంది. కనీసం రోడ్డు నుండి కార్యాలయ కాంప్లెక్స్ వరకు వీధి దీపాలు వెలగడం లేదు. ఈ సందర్భంగా హుస్నాబాద్ హుస్నాబాద్ డివిజన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఆర్డిఓ, తహసీల్దార్, ఎస్టిఓ,వ్యవసాయ,ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖ, ఫారెస్ట్ శాఖలతో కలిపి పదికి పైగా ప్రభుత్వ విభాగాల కార్యాలయాలు ఉన్నాయి.దీంతో ప్రతిరోజు వివిధ పనుల కోసం వచ్చే ఆర్డీవో తహసిల్దార్ ఇతర కార్యాలయాలకు వచ్చే ప్రజలు గాని కార్యాలయాలకు వస్తారు.సిబ్బందికి కాని ప్రజలకు అనుకోకుండా ఆలస్యమై సాయంత్రం వరకు ఉండవలసి వస్తే సాయంత్రం అయిందంటే ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ చుట్టూ రోడ్డు వరకు విద్యుత్ దీపాలు వెలుగడం లేదని చిమ్మ చీకట్లో కార్యాలయ కాంప్లెక్స్ ఉంటుందని, దింతో చీకట్లో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఐఓసీ బిల్డింగ్ చుట్టూ కాకుండా బిల్డింగ్ లోపల కూడా కొన్ని కార్యాలయాల్లో లైట్లు లేక చీకట్లో మగ్గుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చీకట్లో అనుకోని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించడం లేదని, పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి.స్థానిక ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ హుస్నాబాద్ పట్టణానికి మూడు కిలోమీటర దూరం ఉంది కాంప్లెక్స్ చుట్టూ పొలాలు గుట్టలు ఉండడంతో సాయంత్రం కాంగాని విషపురుగులు తిరుగుతుంటాయని,ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో అన్ని డివిజనల్ కార్యాలయాలు ఉన్నాయని ప్రజలు ఇతర పనుల మీద వచ్చి సాయంత్రం వరకు ఉండాల్సి వస్తుందని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు కూడా ఉన్నారని ఆలస్యమైతే రోడ్డు వరకు వెళ్లడం ఇబ్బందిగా ఉంటుందని, కనీసం కాంప్లెస్ చుట్టూ రోడ్డు వరకు వీధిదీపాలు వెలిగేలా ఏర్పాటు చేయాలని ప్రజలు ఇతర కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలవడానికి సహకరించిన మెప్మా ఆర్పిలపై విచారణ జరపాలి?

### బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరిగే వివిధ ప్రభుత్వ కార్యక్రమాలలో కార్యక్రమానికి సంబంధం లేని వ్యక్తులచే ప్రభుత్వం ఇచ్చిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులను తీసుకుని వెళ్లి ఇందిరమ్మ చీరలను వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందన్నారు.మున్సిపల్ ఎన్నికలలో ప్రజలలో వీరికున్న సన్నిహత్యాన్ని ఆసరాగా చేసుకొని ప్రజలకు సంబంధించిన ఆ వార్డు పరిధిలో ఉన్న ఓటర్ల డేటాను లక్ష రూపాయల వరకు తీసుకుని అధికార పార్టీ నుండి పోటీ చేసిన వారికి ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.అధికార పార్టీ కౌన్సిలర్లు గెలవడానికి అవార్డు ప్రజలలోని ఓటర్లపై మెప్మా ఆర్పీలు తీవ్రంగా ఒత్తిడి చేసినట్లు తెలిపారు.ప్రతి మహిళా సంఘానికి లోన్ల విషయంలో కమిషన్ ఇవ్వకపోతే ఫైల్ ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు.చిరు వ్యాపారస్తులకు సంబంధించిన విషయంలో, మైనార్టీల వితంతువుల మరియు ఒంటరి మహిళల లోన్ల విషయంలో ముడుపులు అడుగుతున్నారని ఆరోపించారు.కొంతమంది కౌన్సిలర్ల గెలవడంలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి కొంతమంది ఆర్ఎంపీలు, లైసెన్స్ లేని రేషన్ డీలర్లు కూడా పనిచేసినట్లు తెలిపారు.మెప్మా ఆర్పీలు ప్రభుత్వము నుండి జీతం, కమిషన్ తీసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని,కొంతమంది రేషన్ డీలర్ గా ఒకవైపు కొనసాగుతూ ఆర్పీలుగా కూడా పనిచేస్తున్నారన్నారు.రెండు ఉద్యోగాలకు సంబంధించి, దీని వెనుక కొంతమంది రాజకీయ నాయకుల కుట్ర దాగి ఉందన్నారు.వెంటనే ఇట్టి విషయంలో తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆధారాలతో సహా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## జీడిమెట్లలో మెగా హెల్త్ క్యాంప్ -- పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

### -230 మంది హాజరు ్న ఆరోగ్య పరిరక్షణపై అధికారుల దృష్టి



జీడిమెట్ల, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 33వ రోజు సందర్భంగా జీడిమెట్ల సర్కిల్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా అంకితమైంది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్–55లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో పారిశుధ్య కార్మికులు, ఏంటమాలజీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. మొత్తం 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు నగర ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాలు కార్మికుల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్–55, కుత్బుల్లాపూర్ జోన్ అధికారులు ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. పాల్గొన్న కార్మికులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇటువంటి శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు.

## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు సన్మానం



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 ఏప్రిల్ 2026: తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణను కల్వకుర్తి ఆర్యవైశ్య నాయకులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. నిరుపేద ఆర్యవైశ్యులకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కల్వకుర్తి ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సెక్రటరీ సంబు ముత్యాలు, ట్రెజరర్ గార్లపాటి శ్రీనివాసులు, పోలా సురేందర్, వీరబొమ్మ సురేష్, మాచిపెద్ది రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బీరువాల విరాళం



చేవెళ్ళ,ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర): స్వామి వారి సేవలో భాగంగా ఆలయ అవసరాలకు తోడ్పాటు అందించడం ఆనందంగా ఉందని వెంకటేశ్వర ఫర్నిచర్ యజమాని మోహన్ తెలిపారు. చేవెళ్ళ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయానికి ఆయన రెండు బీరువాలను విరాళంగా అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, పూజారి రాఘవేంద్ర చారి, వైభవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైభవ్.. మోహన్‌కు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, విఘ్నేశ్వర్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి హక్కుల కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతర పోరాటం: సమీరుద్దీన్

చేవెళ్ల,ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణలో ఎన్ఎస్‌యూఐ కీలక పాత్ర పోషిస్తోందని మండల కమిటీ సభ్యుడు ఎం.డి. సమీరుద్దీన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యెడవల్లి వెంకట్ స్వామి, నేషనల్ లీగల్ సెల్ కో.కన్వీనర్ అక్బర్, రాష్ట్ర కార్యదర్శి దేవలపల్లి కర్ణాకర్ గౌడ్, సుమన్ ఆదేశాల మేరకు చేవెళ్ల లోని చైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం వ్యాస రచన పోటీ నిర్వహించారు. విద్యార్థులు పాల్గొన్నారు. 1971 ఏప్రిల్ 9న స్థాపించబడిన ఈ సంఘం దేశంలోని ప్రముఖ విద్యార్థి సంఘాలలో ఒకటిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. కళాశాలల్లో ప్రజాస్వామ్య, లౌకిక విలువలను ప్రోత్సహిస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తోందని వివరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇర్ఫాన్, రాఫత్, సుదర్శన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

### -సర్పంచ్ శ్రీ కిషోర్ శివరామ్ నాయక్



బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, మరియు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గార్లు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్లు" పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. ఇందులో భాగంగా,సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇళ్లు లేని ప్రతి అర్హునికి గూడు కల్పించాలనే సంకల్పంతో సర్పంచ్ శ్రీ కిషోర్ శివరామ్ నాయక్ గారు పెండింగ్‌లో ఉన్న పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారుప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్నారు.

లిముత్యాలమ్మ పేట వాసికి అందిన సొంతింటి భరోసా

?ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ పేట ప్రాంతానికి చెందిన ఆదిమూలం వెంకటేశ్వర్లు గారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్ల పట్టాను అందజేయడం జరిగింది. ఏళ్ల తరబడి సొంత గృహం కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు, ప్రభుత్వ చొరవతో నేడు భరోసా లభిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ

# ఉప్పర్పల్లిలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి సిద్ధహోమం



దౌల్తాబాద్, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని ఉప్పర్పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి సిద్ధహోమం మహోత్సవం కన్నుల పండుగగా భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతోంది. మంగళవారం తిర్మలాపూర్ శాస్త్రుల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించడం, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనం వంటి పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి భక్తులు జలకడవలతో చేరుకుని మహాభిషేకం చేయడం విశేషంగా నిలిచింది. అనంతరం షోడశోపచార పూజలు, మంగళహారతి, రేణుకా ఎల్లమ్మ--జమదగ్ని కళ్యాణం, కళశోద్వాసన, గావురంగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. తదుపరి ప్రముఖ ఒగ్గు కళాకారుడు కుక్కల ఐలయ్య ప్రదర్శించిన ఒగ్గు కథ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్తారి గౌడ్, యాదగౌడ్, శ్రీధర్ గౌడ్, రాజు గౌడ్, రాజలింగం గౌడ్, రవి గౌడ్ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందచేసిన కౌన్సిలర్ చింతల వసంత



బెల్లంపల్లి, ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం లోని 15వ వార్డులో సమస్యలపై కౌన్సిలర్ చింతల వసంత మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. వార్డులో మౌలిక సదుపాయాల కొరత నూతన కరెంట్ పోల్స్ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, గంగ పంపు లైన్ల ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే డ్వాక్రా మహిళా సంఘాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రెండు సులబ్ కాంప్లెక్స్‌ల వద్ద బోర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వీధుల్లో చెత్త నిర్వహణ కోసం తడి, పొడి, హానికర చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా వీధి దీపాలు, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వసతులు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు కౌన్సిలర్ తెలిపారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ): బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు.విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు,08 సెల్ ఫోన్లు,08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను,12 కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు. పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు,బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## 23వ వార్డులో అగ్ని ప్రమాదం... వెంటనే స్పందించిన అధికారులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 23వ వార్డులో అగ్ని ప్రమాదానికి గురైన గొడుగుల విజయలక్ష్మి అనే మహిళ ఇంటిని మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామితో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను తెలియజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పంచనామా త్వరగా పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని బాధిత కుటుంబానికి త్వరగా అందేలా చూడాలని ఆదేశించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రజాప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ జంగం కల్పన, శ్రావణ్, కాంగ్రెస్ నాయకుడు కంకటి శ్రీనివాస్, మున్సిపల్ ఆర్ఐ రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అల్లాదుర్గంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సి ఈ ఓ సిహెచ్ ఎల్లయ్య

అందోల్ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం ఆయన డాక్టర్ సిబ్బందితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని చర్చించారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలను తిలకించారు.ఈకార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీఓ ప్రభాకర్,జూనియర్ అసిస్టెంట్ సజ్జత్ అలీ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం

**- సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన**
**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) గద్వాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మల్దకల్ మండల 33మంది లబ్ధిదారులకు 6 లక్ష 61వేలు 500రూపాయలు చెక్కులను అందజేశారు.

## బిఆర్ఎస్ ఆందోళన ఫలితం

**– పదో తేదీ నుంచి నీటి విడుదల**

తుంగతుర్తి ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర ) ఎస్సారెస్పీ జలాలను ఈ నెల చివరి వరకు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున చేపట్టిన ఆందోళనలు ఫలించాయి. రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులు వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేయడంతో ప్రభుత్వం స్పందించి ఈ నెల పదో తేదీ నుంచి నీటి విడుదలకు సిద్ధమైంది.దీంతో చివరి దశకు చేరుకున్న పంటలు రక్షణ పొందనున్నా యని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పోరాటం కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీకి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బిఆర్ఎస్, మండల అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళనల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల తరఫున చేసిన పోరాటానికి వచ్చిన ఈ ఫలితం సంతోషకరమని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఇక విడుదలయ్యే నీటిని సక్రమంగా వినియోగించుకుని పంటలను కాపాడుకోవాలని రైతులకు సూచించారు.

# తక్షణమే నష్ట పరిహారం అందించాలి...

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి..**

బోధన్, ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్స, మందర్న, ఖాజాపూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన అధిక వడగళ్ల వాన కారణంగా రైతుల పంటలకు తీవ్ర నష్టం సంభవించిందని, అట్టి రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందజేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారితో కలిసి మేడపాటి జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించి, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. పంట నష్టం జరిగిన రైతులకు సరైన పరిహారం అందించకపోతే బీజేపీ పార్టీ రైతుల పక్షాన బలమైన ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు గంగాధర్, సరిన్, ఇంద్రకరణ్, జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల రాంచందర్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్‌లో బుల్డోజర్ గర్జన

**- ఆక్రమణదారులకు సిఎంసి షాక్ ట్రీట్మెంట్**
**-చట్టాన్ని సవాల్ చేసిన వారికి కఠిన సమాధానం , ఒక్కరోజులోనే అక్రమ నిర్మాణాల నేలమట్టం, ఇకపై ఆక్రమిస్తే జైలు దారి తప్పదని హెచ్చరిక-**
**బాక్స్ ఐటమ్; సిఎంసి అల్టిమేటం -**
**- ఇక లెక్కచేయకపోతే తీవ్ర పరిణామాలు**




గాజులరామారం, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): ఇన్నాళ్లు రహదారులను తమ సొంతంగా మార్చుకున్న ఆక్రమణదారులకు షాపూర్ నగర్‌లో సిఎంసి అధికారులు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో పోలీసుల సమక్షంలో బుల్డోజర్లు గర్జించగా, అక్రమంగా నిర్మించిన షెడ్లు, దుకాణాల విస్తరణలు క్షణాల్లో నేలమట్టమయ్యాయి. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు ఈసారి అధికారులు ఎలాంటి రాజీ పడలేదు. ముందస్తు నోటీసులు, హెచ్చరికలు అన్నీ విస్మరించిన ఆక్రమణదారులపై 'జీరో టాలరెన్స్'తో చర్యలు చేపట్టారు. ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఘాటుగా స్పందిస్తూ, "రోడ్లు ప్రజల కోసం… ఆక్రమణదారుల కోసం కావు అని తెలిపారు. చట్టాన్ని ఎవరైనా సవాల్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇకపై ఒక్క అంగుళం కూడా ఆక్రమించినా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం" అని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు, రహదారులపై వ్యాపార విస్తరణలు పూర్తిగా నిషేధమని, ఇకపై ఎవరైనా చట్టాన్ని లెక్కచేయకుండా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ లో ఏసీపీ సుమిత్ర, టీపీఎస్ మచేందర్, ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది, సిఎంసి బృందం సమన్వయంతో పనిచేశారు. ఈ ఘటనతో షాపూర్ నగర్‌లో ఆక్రమణదారుల్లో తీవ్ర భయం నెలకొనగా, స్థానిక ప్రజలు మాత్రం "ఇలాంటివి నిరంతరం కొనసాగాలి అంటున్నారు… అప్పుడే రోడ్లు ప్రజలకు దక్కుతాయి" అంటూ అధికారుల చర్యలను సమర్థించారు.

## తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పురపాలక సంఘ వాహనాలకు అందించాలి

**-హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ పద్మ**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ ఆధ్వర్యంలో 14వ వార్డ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త విభజన, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ బ్యాన్ వంటి అంశాలపై ప్రజలకు వివరించారు.అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రకారం చెత్తను తడి, పొడి, సానిటరీ, హానికరమైన చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు.డ్రైనేజీలలో చెత్త వేయరాదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్‌కు బదులుగా మెప్మా ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం డ్రైనేజీల వెంట స్ప్రేయింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, వార్డ్ ఆఫీసర్లు శేఖర్, శ్రీకాంత్, ఆర్పీ అరుణ, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చిల్వేర్ లో జరుగుతున్న హెల్త్ క్యాంప్ తనిఖీ చేసిన ఇన్చార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్

అందోల్ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని చిల్వేర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న హెల్త్ క్యాంపును తనిఖీ చేసిన ఇన్చార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగప్ప, సర్పంచ్ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## అంగన్ వాడిల్లో పోషకారం అందించాలి



### సర్పంచ్ బండి స్వామి

మల్హార్, ఏప్రిల్ 06 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని అంగన్ వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందేలా సిబ్బంది కృషి చేయాలని తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి అన్నారు. సోమవారం తాడిచెర్ల వ అంగన్వాడీ సెంటర్లో తనిఖీలు చేశారు. టీచర్ ఆయా సమయపాలన పాటిస్తున్నారా లేదాని ఆరా తీశారు. రోజువారి రిజిస్టర్లను తనిఖీలు చేశారు. చిన్నారులకు, బాలింతలకు గర్భిణులకు ప్రభుత్వం అందించే పోషక ఆహారాలను అందించాలని ఆదేశించారు. అనంతరశీ చిన్నారులకు, బాలికలకు, బాలామృతం పల్లి పట్టీలు అందజేశారు.

## వేసవిలో నీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

### - సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్



దౌల్తాబాద్,ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీ సమస్యను స్థానిక సర్పంచ్ ముచ్చమర్రి అనురాధా రమేష్ గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకన్నారు.గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పారిపోతుండటంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వెంటనే లీకేజీలను సరిచేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధా రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతరాయంగా శుద్ధమైన తాగునీరు అందించటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కేంసారం నాగరాజు తదితరులున్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### - ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

మల్హార్, ఏప్రిల్ 07 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పట్టి సమ్మయ్య కుటుంబాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు మంగళవారం ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరమార్శించి ప్రగడ సంతాపాన్ని తెలియజేశారు. మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయంగా అందించడం జరిగింది, అధైర్య పడవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ లక్ష్మిరాజు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో గ్రామాభివృద్ధి లక్ష్యం

### సర్పంచ్ కొల్లు పుల్లమ్మ

చిలుకూరు ఏప్రిల్ 07:( విజన్ ఆంధ్ర) ప్రజాపాలనలో ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడడం గ్రామాభివృద్ధి కొరకు కృషి చేస్తానని సర్పంచ్ కొల్లు పుల్లమ్మ అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా రెండు,మూడు వార్డులలోని ఉన్న నీటి సమస్య ను గుర్తించి నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడడం గమనించి అప్పటికప్పుడు క్రొత్త మోటర్ ను కొనుగోలు చేసి ముత్యాలమ్మ గుడి దేవాలయంలోని ఉన్న బోరుకు బిగించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. దీని ద్వారా వార్డులలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వేసవికాలంలో గ్రామంలో నీటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించడానికి అదనంగా మరో క్రొత్త మోటార్ ను కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ, గ్రామపంచాయతి కార్యదర్శి



షరీఫుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కొల్లు నాగయ్య, వార్డు సభ్యులు షాకీర్ పాషా, గ్రామపంచాయతీ సిబ్బంది బండి ఉపేందర్, ముదిగొండ బాబు, సునీత ఎలీషా వీరలక్ష్మి పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయంలో ఘనంగా ఆంగ్ల పేస్ట్ వేడుకలకు పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి

కేశంపేట ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ) మండల పరిధిలోని ఆదర్శ విద్యాలయం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఈఈఎల్ఎల్ వ్యవస్థాపకులు వెంకట్ పాల్గొన్న ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థుల ఉత్సాహం నడుమ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఆసక్తిని పెంపొందించడం వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో స్కిట్స్ పాటలు మరియు నృత్య ప్రదర్శనలు అందించి ఆకట్టుకున్నారు. ఆంగ్ల భాషలోనే నిర్వహించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఫేస్టులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాష పై పట్టు సాధించడానికి ఇవి



మంచి వేదికలు అని అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందించారు.

## క్రమశిక్షణతోనే విజయ శిఖరాలు సాధ్యం: సమతా వెంకట్ రెడ్డి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు

చేవెళ్ల,ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు.. ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు,డా. ఎం.ఏ. మాలిక్, ఎ. కవిత పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని దాని కోసం నిరంతరం శ్రమించాలన్నారు. పోటీ ప్రపంచంలో నిలవాలంటే కృషి,



పట్టుదల తప్పనిసరి అని ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భావోద్వేగ ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి మణిషారెడ్డి, శ్రీనివాస్, ముడవత్ కృష్ణా నాయక్, మధుసూదన్ రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ......

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్07(విజన్ ఆంధ్ర); పెద్దవూర మండల తహసీల్దార్‌గా బానోతు ఖాశిం నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.జనగాం జిల్లా డిఎంసిఎస్ ఆఫీస్ నుండి ఆయన బదిలీపై పెద్దవూర కు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు దండ.శ్రీనివాస్ రెడ్డి,హబీబ్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

### ఇంటిపనులతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### కౌన్సిలర్ చింతల వసంత

బెల్లంపల్లి, ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : వరల్డ్ హెల్త్ డే సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డులోని అంగన్వాడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల వసంత పాల్గొని గృహిణిలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇంటి పనులతో బిజీగా ఉన్న గృహిణులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం చేయడం, మరియు అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా పరిశుభ్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యంపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ పద్మ, ముత్యాలు, ఆయా కమలతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# లక్షల ప్రజాధనం పందుల పాలు...

## - జెన్కో ఆర్ అండ్ ఆర్ సైట్ పై అధికారుల నిర్లక్ష్యం

మల్హర్, ఏప్రిల్ 07 విజన్ ఆంధ్ర... మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్లలో జెన్కో భూ నిర్వాసితుల కోసం లక్షల వెచ్చించి నిర్మించిన పునరావాస కేంద్రం (=ఢ= కాలనీ) ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యంతో పందుల నిలయంగా మారింది. నిర్వాసితుల కోసం కట్టిన కమ్యూనిటీ హాల్, పబ్లిక్ పార్కు, హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ భవనాల్లో పందులు తిష్టవేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. పందుల యజమానులు వీటిని సొంత ఆస్తుల్లా వాడుకుంటున్నారని, అటుగా వెళ్లే రైతులపై పందులు దాడులు చేస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజాధనం వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ) మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన గుత్తి మమతకు 2,50,000 రూపాయలు సియం సహాయం నిధి చెక్కును నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి అందించారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు ఆదుకునే సీఎం సహాయనిధి మరోసారి ప్రాణదారంగా నిలిచిందని అన్నారు.

# సంగారెడ్డి అడిషనల్ డీఆర్డీఓ కోర్పోల్ గ్రామంలో డ్రైనేజ్ సోక్‌పిట్ పరిశీలించారు.



చౌటకూర్ ఏప్రిల్ 07( విజన్ ఆంధ్ర) :- మండలకేంద్రంలో కోర్పోల్ గ్రామాన్ని సంగారెడ్డి జిల్లా అడిషనల్ డీఆర్డీఓ జి. బాలరాజు సందర్శించి, గ్రామంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్ ఎండ్ పాయింట్ సోక్‌పిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అడిషనల్ డీఆర్డీఓ అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ ఎండ్ పాయింట్‌లను నిర్మించుకోవాలని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడతాయని తెలియజేశారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల్లో ఉపాధ్యాంతరం హామీ పనులను కల్పించాలి, ప్రజలకు అవగాహన కల్పించాలి, పని జరిగే చోట శ్రామికులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మధులత , ఎంపీడీఓ కె. శంకర్, ఏపీఓ రామ్మోహన్, ఈఓ మహేశ్వర్ రెడ్డి , టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 07 : టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళల్లో రెండవ స్థానంలో ఉండే గర్భాశయముఖ క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన ఈ వైరస్‌ను ఎదుర్కొనేందుకు 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున మండలంలోని బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. "అన్నీ భాగ్యాల కంటే ఆరోగ్యం మహాభాగ్యం" అనే మాట వాస్తవమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గర్భాశయముఖ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళల పరిస్థితిని స్వయంగా చూశానని, ఈ వ్యాధి చికిత్సలో కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సలు చాలా కష్టతరంగా ఉండటమే కాకుండా ఆర్థికంగా కూడా భారమవుతాయని తెలిపారు. అందువల్ల చిన్నప్పటి నుంచే అవగాహన పెంపొందించుకుని, ఆరోగ్యంలో ఏ చిన్న మార్పు కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. బహిరంగ మార్కెట్లో ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను తెలంగాణ



ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, కోరం సురేందర్, సర్పంచ్ పూల్ బంతి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, వైద్యులు కందుల దినేష్, కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలి

## - ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 7 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ట్రాఫిక్ ఎస్సై ఆధ్వర్యంలో అలర్ట్ టుడే ఎలైవ్ టుమారో, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు వాహనదారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాహనదారులతో ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు కాకుండా అరికట్టాలన్నారు. అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, ఇతర జిల్లాల కంటే సిద్దిపేట జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్ లు ఎక్కువ ఉన్నాయన్నారు. పొద్దున వెళ్లి పని చేసుకోని వచ్చేవారు పేదవాళ్లు ఉంటారని,వారు మద్యం సేవించి ఫైన్ కట్టవద్దని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అతివేగం ప్రమాదకరమని, ఇతరులకు



వాహనం ఇవ్వడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం డివైడర్ క్రాస్ చేయకుండా మధ్యలో నుండి తిప్పుకోవడం ఇటువంటి తప్పులు చేయవద్దన్నారు. ప్రతి ఒక్క వాహనంకు ఇన్సూరెన్స్ కట్టి ఉండాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, దూదియ నాయక్, సంపత్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఈరోజు కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పడిన ఏప్రిల్ 7 నే అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఆరోగ్యం అంటే శారీరక ఆరోగ్యమే గాక మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండడమన్నారు. ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనస్సు ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్య మన్నారు. జపాన్ దేశం లోని "ఒకినావా" ప్రాంతానికి చెందిన ప్రజలు నిర్థిష్టమైన ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వంద సంవత్సరాలకు పైగా జీవిస్తారన్నారు. వారు భోజనం విషయంలో "హరా హచి బు" అను నియమాన్ని పాటిస్తారని దాని అర్థం 80% మాత్రమే భుజించడం, తద్వారా వారు జీర్ణ వ్యవస్థపై మరియు శరీర బరువుపై మంచి పట్టు సాధిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమతుల ఆహారం, వ్యాయామం, యోగా, మెడిటేషన్ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించాలన్నారు. ఉద్వేగ నియంత్రణ కలిగి వత్తిడిని జయించాలన్నారు. టైప్ 2 మధుమేహం మరియు అధిక రక్తపోటు అను రెండు నిశ్శబ్ద హంతక వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్, అల్యూమినియం, టెఫ్లాన్ వాడకాన్ని నిలిపి వేయాలన్నారు. ధూమపానం, మద్యపానం మరియు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఆహారంలో పీచు పదార్థం, ప్రోటీన్స్, ఒమేగా 3 ఫాటీ ఆమ్లాలు, విటమిన్స్ తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు 8 గంటల నిద్ర తప్పనిసరి



అని కాని కంప్యూటర్, సెల్ ఫోన్ ఎక్కువగా వినియోగించడం వల్ల నిద్రను కల్గించే మెలటోనిన్ హార్మోన్ విడుదల తగ్గిపోతుందన్నారు. వత్తిడి వల్ల కార్టిసాల్, అడ్రినాలిన్ వంటి స్ట్రెస్ హార్మోన్లు విడుదలై శరీరానికి ఎంతో నష్టం చేస్తాయని కాని సంతోషంగా ఉండటం వల్ల డోపమైన్ ఎండార్ఫిన్స్, సెరటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయన్నారు. మైదా, బేకరీ పదార్థాలు, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. వాక్సిన్లను తీసుకోవడం, రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా పోలియో, కాన్సర్ వంటి వ్యాధుల్ని నివారించవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని కలరా, డెంగీ, మలేరియా వంటి వాహక ఆధారిత వ్యాధులను నియంత్రించవచ్చన్నారు. హెచ్. ఐ. వి, ఎస్. టి. డి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్. శ్రీనివాస్, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఇ.సోమ్లా, యం. హరిప్రియ, కె. అన్నపూర్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కారేపల్లి వారాంతపు సంత నిలుపుదల

సింగరేణి,ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) కారేపల్లి గ్రామపంచాయతీకి పన్ను చెల్లించని కారణంగా వారాంతపు సంత మూతపడనుంది. వివరాలలోకి వెళ్తే కారేపల్లి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ పరిధిలోని పశువుల సంత దేవాదాయ శాఖ ఆధీనంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రతి ఆదివారం నిర్వహించబడుతుంది. కానీ ఇప్పుడు సంతను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు సోమవారం కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ తెలిపారు. దేవాదాయ శాఖ వారు గ్రామపంచాయతీకి 15 శాతం పన్నును గత పది ఏళ్ల నుండి చెల్లించాల్సి ఉండగా, అట్టి పైకాన్ని చెల్లించకపోవడంతో దేవాదాయ శాఖ వారికి గ్రామపంచాయతీ నోటీసులు అందజేశామన్నారు. పంచాయతీ పాలకవర్గం ఇటీవల ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లారు. అయినను దేవాదాయ శాఖ స్పందించకపోవడంతో 12వ తారీకు నుండి నడిచే వారాంతపు సంతను పూర్తిగా నిలుపుదల చేయనున్నట్లు కార్యదర్శి సూచించారు.

# రోడ్లపై చెత్త వేయరాదు...

## మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి..

బోధన్, ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర) : రోడ్లపై చెత్త చెదారం వేయరాదని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని 1వ వార్డులో గల మురికి కాల్వలలో పేరుకు పోయిన చెత్తను మినీ జేసీబీ సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కు సంబంధించిన చెత్త సేకరణ వాహనాలలోనే చెత్తను వేయాలని, చెత్త చెదారాన్ని బయట పడేయవద్దని ప్రజలకు మున్సిపల్ చైర్ పర్సన్ అవగాహన కల్పించారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్లు లక్ష్మి రామ్మూర్తి, తూము శరత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇంద్రకరణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారీ నవీన్ తదితరులు ఉన్నారు.

## గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులుకు ఘన సన్మానం

అనంతగిరి, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలం



వాయిల సింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులును జీవనోపాధి కోసం బయటి ప్రాంతాలకు వెళ్ళిన వాయిలసింగవరం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ గా గ్రామానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు అలాంటి వ్యక్తి నేడుగ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం హర్షనీయమని యువకుడు విద్యావంతుడు అయిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామం మరింత అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగం రాము, శీలం సైదులు, గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి, బుర్రా సైదులు, సంధ్యాల వెంకటేశ్వర్లు, తుంగం పెద వెంకటేశ్వర్లు, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో భరోసా అవగాహన కార్యక్రమాలు

కొత్తగూడెం చుంచుపల్లి ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా టీం ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. భరోసా సపోర్ట్ పర్సన్ రామాదేవి, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, ములకలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది కలిసి ఐదు వేర్వేరు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ములకలపల్లి పీహెచ్‌సీలో 135 మంది ఆశా వర్కర్లు, సిబ్బంది, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో 245 మంది విద్యార్థులు, సిబ్బంది, ప్రాథమిక పాఠశాలలో 25 మంది, విజయపురి కాలనీలో 53 మంది, ములకలపల్లి గ్రామంలో 35 మంది ప్రజలు పాల్గొన్నారు. మొత్తం 493 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొని అవగాహన పొందారు. ఈ సందర్భంగా భరోసా సేవల గురించి వివరించడంతో పాటు గుడ్ టచ్--బ్యాడ్ టచ్, పోక్సో చట్టంపై ఉదాహరణలతో అవగాహన కల్పించారు. అలాగే సోషల్ మీడియా, మొబైల్ ఫోన్




వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, యవ్వన దశలో ఆకర్షణల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, విద్య ప్రాముఖ్యతపై చర్చించారు. టీ-సేఫ్ యాప్ వినియోగంపై కూడా పాల్గొనేవారికి వివరించారు. అదనంగా ఫిల్లిస్ క్రిస్టల్ పద్ధతులు(మేపోల్, స్టార్) గురించి తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని డిసిసి జిల్లా అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ ని రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నూతన కార్యవర్గం అహర్నిశలు పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలన్నారు అదేవిధంగా ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత బలంగా పార్టీని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత సి డబ్ల్యూ సి సభ్యులు



చల్లా వంశీ చందర్ రెడ్డి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి కుచ్చుకుల్లా రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

బెల్లంపల్లి ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం జన్నాపూర్, టేకులపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు శుభ్రపరచాలని, పైప్ లైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజ న నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ



ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికేట్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శులు పారిపెల్లి శ్వేత, రమణ, ఉప సర్పంచ్ లు కోట ఇంద్రమోహన్, పోలగాని దేవక్క, ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# చలివేంద్రాన్ని ప్రారంభించిన 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్..

ఖమ్మం, ఏప్రిల్ 7(విజన్ ఆంధ్ర)55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలో త్రాగునీరు చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఈ మంగళవారం నాడు ప్రజలకు తాగునీటితో పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ మాట్లాడుతూ..ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నివాసులు వేముల అశోక్, ఆనందలక్ష్మి ఉదారంగా సహకారం అందించారని, వారి సహకారం ద్వారా మజ్జిగ పంపిణీ విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఖమ్మం వాలంటీర్స్ వారు, వేముల అశోక్, ఆనందలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ శ్రావణి కూడా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# శంకరపట్నంలో వరుస దొంగతనాలు...

## ఇటు మొలగూర్ లో గుప్త నిధుల తవ్వకాలు....

## భయాందోళనలో మండల ప్రజలు...

## ఉన్నతాధికారులు స్పందించాలి....

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 8) : శంకరపట్నం మండలంలో వలస దొంగతనాలు ఇటు గుప్తనిధుల తవ్వకాలు భయాందోళనలో మండల ప్రజలు ఉన్నారని మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సుమారుగా 35 వేల పైన జనాభా కలిగి ఉన్న మండలం. కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 27 గ్రామపంచాయతీలతోపాటు, ఆమ్లెట్ విలేజీలు, ఉన్నాయి. ఇటు సైదాపూర్ మండలం ఆనుకొని చర్లపల్లె, అటు వీణవంక మండలం ఎలుబాక వరకు, అర్కశీడ్ల, వీణవంక మండల కేంద్రాన్ని ఆనుకొని, కల్వల, ఇటు మానకొండూర్ మండలం గంగిపల్లి, ఎరడపల్లి గ్రామం, జాతీయ రహదారి పైన హుజురాబాద్ మండలం సింగాపూర్ వరకు, కొత్తగట్టు గ్రామం, ఇటు మొలంగూర్, మండల కేంద్రం కేశవపట్నం, వంకాయ గూడెం, తాడికల్, జాతీయ రహదారి ఆనుకొని ఉంటాయి. పై భాగంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం అనకొని ,కరీంపేట్, చింతగుట్ట, ఇప్పలపల్లి గ్రామాలు ఉంటాయి. 27 గ్రామపంచాయతీలు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఉన్నాయి. గ్రామాల్లో రక్షణ కోసం









నాడు కేశవపట్నం నేడు శంకరపట్నం మండలం గా పిలుచుకునే మండల పరిధిలోకి, కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఉంది. ప్రజల రక్షణ ,ఆస్తుల రక్షణ చేపట్టడం జరుగుతుంది. ఇటీవల కాలంలో గత కొన్ని రోజుల నుండి కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని, కరీంపేట్, ఇప్పల పల్లె, కొత్తగట్టు, శివారులో వరుసగా మెయిన్ కెనాల్ కు బిగించి ఉన్న రైతులకు చెందిన విద్యుత్తు మోటార్లు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన ఘటనలు ఉన్నాయని, మెట్ పల్లి గ్రామంలో ఒకేరోజు 5 ఇండ్లలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడినారని, ముత్తారం, ఏరడపల్లి, గ్రామాల్లో గల దేవాలయాల్లో, ఇటీవల కొన్ని రోజుల క్రితం గొల్లపల్లి శివారులో టీ స్టాల్, కొత్తగట్టులో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దొంగతనానికి పాల్పడి పాఠశాల మధ్యాహ్నం సామాగ్రి అయిన గ్యాస్ సిలిండర్లు 2, వంట సామాగ్రి, దొంగిలించినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిట్టపల్లి మధుసూదన్ కేశవపట్నం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. మార్చి 24న పురాతన కట్టడాలు నైజాం కాకతీయ కాలం నాటి పేరు ప్రఖ్యాతులు ఉన్న మొలంగూర్ గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు జరగడంతో మార్చి 25 న గ్రామ సర్పంచ్ పూదరి రాజు పోలీసులకు సమాచారం అందించగా, 28 మార్చిన కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా పురావస్తు శాఖ జిల్లా సహాయకులు రవితేజ గుప్త నిధుల తవ్వకాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పూర్తి ఆనవాళ్లను సేకరించినట్లు పేర్కొన్నారు. పది రోజులు దాటిన గుప్తనిధుల ముఠాను గుర్తించలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు మండలంలో దొంగతనాలు అరికట్టకపోవడంతో మండలంలో వరుస దొంగతనాలు గుప్తనిధుల తవ్వకాలు జరగడంతో మండల ప్రజలు భయభ్రాంతులకు లోన్ అవుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గుప్త నిధుల తవ్వకాల ముఠాను గుర్తించి, దొంగతనాలను అరికట్టి, దొంగల ముఠాను గుర్తించి శాఖ పరంగా న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకొని మండల ప్రజల భయభ్రాంతులను తొలగించి మండల ప్రజలను స్వేచ్ఛ వాతావరణంలో జీవించేందుకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కృషి చేయాలని మండల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుచున్నారు.

# 108 పని తీరు పరిశీలన

నేలకొండపల్లి, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : స్థానిక ప్రభుత్వ హస్పిటల్ వద్ద నున్న 108 వాహనం అంబులెన్స్ ను మంగళవారం జీవీకే ఈఎంఆర్ ఐ గ్రీన్ హెల్త్ (జీవీకే ఈయంఆర్ఎ) పనితీరు ను ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీర్దున్ పరిశీలించారు. అంబులెన్స్ లో ఉన్న వాస్తవమైన పరికరాల పని తీరు, మందుల సంఖ్య, గడువు తేది, వాటి నిర్వహాణ రికార్డుల గురించి తనిఖీ చేశారు. 108 సర్వీస్ల గురించి సమగ్ర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ కేంద్ర కార్యాలయం ఆడిటర్ ఫకీర్ దాసు, జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, నేలకొండపల్లి టెక్నిషియన్ ఈయంటీ పుష్ప, ఫైలెట్ పాలడుగు రామకృష్ణ పాల్గొన్నారు.

# లింగోజిగూడెం 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బోసి హరి బాబు

చౌటుప్పల్, ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర:చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బోసి హరి బాబు ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన హరి బాబు మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీ విశ్వసించి ఈ పదవిని అప్పగించినందుకు బీఎన్ రెడ్డి,కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్,మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్ళెం దయాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు పర్న్ శివ రెడ్డి ,మందోరి సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బీసీ సర్పంచులకు ఘన సన్మానం

మాట్లాడుతూ... బీసీలు తమ హక్కులను సాధించుకోవాలంటే సంఘటితంగా ముందుకు రావాలని, "మన ఆలోచన -- మన సాధన" అనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం సమగ్ర కృషి అవసరమని పేర్కొన్నారు.బీసీ హక్కులపై అవగాహన రాష్ట్ర ఉపాధ్యక్షులు రామేశ్వరం విఠలయ్య గౌడ్ మాట్లాడుతూ... బీసీలకు తగిన ప్రాతినిధ్యం రావాలంటే రాజకీయంగా, సామాజికంగా బలోపేతం కావాలని సూచించారు. తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు మాట్లాడుతూ... బీసీ వర్గాలు ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు ధర్పల్లి రవి, రాము, రమేష్ యాదవ్.సర్పంచులు ఒగ్గురాజు, కుక్కల పద్మమ్మ, చంద్రయ్య,గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, 42% గౌడ సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాస్ గౌడ్, గోపాల్, సందీప్, సుభాష్, ఉపసర్పంచులు మాణిక్యం, శేఖర్, పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం....

**=ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమం**

**=ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు,ప్రజలు వినియోగించాలి.**

**=జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్**

పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-07(విజన్ ఆంధ్ర) ఆరోగ్యమే మహాభాగ్యం... మంచి జీవనశైలి, సమతుల్య ఆహారం, ప్రతిరోజు వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జంక్ ఫుడ్, శీతల పానీయాలు, పొగాకు ఉత్పత్తులను దూరంగా ఉంచాలని, ఉప్పు-చక్కెర వినియోగాన్ని మితంగా పరిమితం చేయాలని చెప్పారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ సాధ్యమని, అలాగే వ్యాధి నిరోధక టీకాలతో పలు వ్యాధులను నివారించవచ్చని వివరించారు. సొంతంగా మందులు వాడకుండా



వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిపుణుల సేవలు, గర్భిణీలకు ఉచిత పరీక్షలు, స్కానింగ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకంటే ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని, ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని కోరారు. నవజాత శిశువులకు టీకాలు, పిల్లల వైద్య సేవలు, అలాగే టీ-హబ్ ద్వారా వివిధ నిర్ధారణ పరీక్షలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి, డాక్టర్ బి శ్రీరాములు, ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, నర్సింగ్ సూపర్డెంట్ జమున, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డి పి ఎం ఓ రమేష్, ఎస్ యు ఓ రవీందర్ ఇతర నర్సింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# గ్యాస్ బండల కోసం నిరీక్షణ..!

## - పోలీసుల పహారా నడుమ పంపిణీ

నేలకొండపల్లి, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : గ్యాస్ బండలు పంపిణీ పక్రియ రోజు రోజు కు ఉద్రిక్తతంగా మారుతుంది. చివరకు పోలీసుల పహారా నడుమ గ్యాస్ బండలు పంపిణీ జరిగింది. వివరాలు ఇలా ఉ న్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్యాస్ బండలను మంగళవారం పంపిణీ ప్రక్రియ ను చేపట్టారు. కాగా ఏజెన్సీ వారి కి కేవలం 60 బండలు మాత్రమే వచ్చాయి. బుకింగ్ చేసుకున్న వారు దాదాపు 200 మంది వినియోగదారులు చేరుకున్నారు. పంపిణీ ప్రక్రియ కు ఇబ్బందిగా మారటంతో వినియోగదారులు ఎండ తీవ్రత కు తట్టుకోలేక అగ్రహాం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా ఏజెన్సీ కార్యాలయం లోకి చొరబడటంతో ఉద్రిక్తతంగా మారింది. అరుపులు, కేకలు, తోపులాట మధ్య గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వినియోగదారులను బయటకు పంపించారు. రోజుల తరబడి గ్యాస్ బండల కోసం వస్తున్నామని ఇంకెన్నాళ్లు తిరగాలని నిర్వహాకులు, పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. పోలీసులు 60 బండలకు సంబంధించిన



గ్యాస్ పుస్తకాలను తీసుకుని ఒక్కొక్కరిని పేర్లు పిలిచి వీరు మాత్రమే ఇక్కడ ఉండాలని...మిగతా వారు అంతా వెళ్లాలని ఆదేశించారు. దీంతో వినియోగదారులు తాము ఇంకా ఎంత కాలం తిరగాలని వాదన 'కు దిగారు. ఏఎస్సై లతీఫ్ షరీఫ్ ఆందోళనకారులతో చర్చించి బుకింగ్ మేరకు సీరియల్ గా పంపిణీ జరుగుతుందని.. ఎవరూ ఆందోళన చెందవద్దని నచ్చజెప్పారు. పోలీసుల పహారా నడుమ గ్యాస్ బండలను పంపిణీ చేశారు. చాలా వరకు వినియోగదారులు అగ్రహాం వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# కుత్బుల్లాపూర్‌లో ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టి



**- ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరణ**

**- ప్రజా సంక్షేమమే లక్ష్యమని స్పష్టం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు, స్థానిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని స్వీకరించిన వివేకానంద్ ప్రతి అంశాన్ని శ్రద్ధగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే తమ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్ వాడి లో గర్భిణీలకు శ్రీమంతం

కాటారం, విజన్ ఆంధ్ర , ఏప్రిల్ 7: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా శ్రీమంతం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య పాల్గొని లాంఛనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలకు, తల్లులకు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందజేశారు. రక్తహీనత రుగ్మత నుంచి కాపాడుకునేందుకు గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ఆరోగ్య రక్షణ సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సరస్వతి, టీచర్లు హేమలత, విమల, లక్ష్మి, ఆశా కార్యకర్త రాజేశ్వరి, వార్డు మెంబర్ మానేం రాజబాబు, నాయకులు జోడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో సీసీ రోడ్ పనుల ప్రారంభం

**- ఎంఎల్ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు**

**- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 ఏప్రిల్ 2026 : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో సీసీ రోడ్ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన ఈ పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు బోడ నర్సింహా, రాజేష్ కుమార్, గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు హోటల్ శ్రీను, ఏయా ఖాన్, దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిభా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి..



ఇల్లందు, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర)ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు జ్యోతిబా పూలే జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించిన ముఖ్య సమావేశం ఎస్ ఓ టు జి ఎం ఛాంబర్ లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎస్.ఓ. టు జి.యం. రామస్వామినిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిభా పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 11, 2026న సాయంత్రం 6:00 గంటలకు సి.ఆర్. క్లబ్‌లో జయంతి వేడుకలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూలే సేవలను స్మరించుకోవడం, పుష్పాంజలి ఘటించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. అలాగే విద్యార్థులు, విద్యార్థినుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. కావున ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, సంఘ ప్రతినిధులు మరియు బి. సి. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, డీజిఎం సివిల్ రవికుమార్, జెకె 5 ఓసి మేనేజర్ పులి పూర్ణచందర్, సి. హెచ్. పి. దామోదర్ రావు, సర్వే ఆఫీసర్ వి. రామ్మూర్తి, పర్సనల్ ఆఫీసర్స్ వరిపల్లి అజయ్, ఇక్బాల్ షరీఫ్ బీసీ సభ్యులు గొగ్గుల యాదగిరి బండారు కోట సాంబయ్య, సిలబోయిన వేణు, తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్ లు అమ్ముకుంటున్నా వ్యక్తి అరెస్ట్

గూడూరు ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): ఈరోజు ఉదయం సుమారు సమయం 9.30 గంటలకు మహాలక్ష్మి ఏజెన్సీ గ్యాస్ ఖానాపూర్ మండలం వరంగల్ జిల్లా కు సంబంధించిన డెలివరీ బాయ్ సతీష్ టాటా ఏసీ ట్రాలీ నెం. ఘా 36 ఎదీ 3767 వాహనములో మొత్తం 32 గ్యాస్ సిలిండర్లు (17 ఫుల్, 15 ఖాళీ ) బతుకమ్మ ఘాట్ నెక్కొండ రోడ్ గూడూరు నందు 5 సిలిండర్లు కస్టమర్స్ కి కాకుండా బయట బ్లాక్ మార్కెట్ నందు అమ్ముతుండగా ఎన్ఫోర్స్మెంట్ జ× వసంత్ కుమార్ గారు రెడ్ హ్యాండెడ్ పట్టుకుని డిప్యూటీ తహసీల్దార్ (జూ), మహబూబాబాద్ గారికి అప్పగించడం జరిగింది తదుపరి విచారణలో టాస్కోఫోర్స్ ాూణ ప్రభాకర్ గారు, లక్ష్మా రెడ్డి గారు, జ× వసంత్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ (జూ), గూడూరు ా× గిరిధర్ రెడ్డి గారు కేసు నమోదు చేసి గ్యాస్ సిలిండర్లను తగు భద్రత నిమిత్తం రాజ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, కేసముద్రం కు కలెక్టర్ (జూ) గారి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సేఫ్ కస్టడీ కి అప్పగించడం జరిగింది.

# చలో వరంగల్ - మహా ధర్నాలో పాల్గొన్న

**- జిల్లా జేపీసీ చైర్మన్ శివప్రసాద్**

గద్వాల ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ- జేఏసి) పిలుపు మేరకు చలో వరంగల్ - మహా ధర్నా కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా నుండి సుమారు 200 మందికి పైగా ఆర్టిసన్ కార్మికులు పాల్గొన్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా జేఏసీ చైర్మన్ శివప్రసాద్ తెలిపారు. ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యలతో పాటు అన్ మాన్, పిసురేటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ధర్నాలు చేస్తున్నా విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం కనీసం చర్చలకు ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి విముఖత చూపడంతో మంగళవారం వరంగల్, హన్మకొండ నగరంలోని టిజిఎన్ పిడిసిఎల్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20వేల మంది ఆర్టిసన్ కార్మికులు వరంగల్ నగరంలోని పబ్లిక్ గార్డెన్ నుండి టిజిఎన్ పిడిసిఎల్ కార్యాలయశీ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా 327యూనియన్, 1104 యూనియన్, టిఅర్ వికేఎస్ యూనియన్ నాయకులు వారి సంపూర్ణ మద్దతు తెలుపుతూ విద్యుత్ ఆర్టిసన్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ రేపు అనగా 08-04-2026,బుధవారం ఉదయం 09:00 గంటల నుండి ఆర్టిసన్ కార్మికులు చేపట్టే నిరవధిక సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రాముడు, అనంత రెడ్డి, సతీష్, కుమార్, లోకేశ్వర్ రెడ్డి, చందు, రాఘవేంద్ర, రవి, కొండలయ్య, నరేంద్ర ఆచారి, మహబూబ్ బాష, ఆర్టిసన్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జేఎన్టీయూ యూనివర్సిటీకి బాంబు బెదిరింపు

**- యూనివర్సిటీ లోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో పోలీసుల తనిఖీలు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 07: కూకట్ పల్లి లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో మంగళవారం యూని వర్సిటీ కి సంబంధించిన మెయిల్ కి బాంబు పెట్టినట్లు బెదిరింపు లేఖ రావడం తో అప్రమత్తమైన యూనివర్సిటీ యంత్రాంగం పోలీసులకు సమాచారం అంది 0 ంచడంతో హుటా హుటిన పోలీసులు యూనివర్సిటీ లోని అడ్మిన్ బిల్డింగ్ లో తనిఖీలు చేపట్టారు.





# ఘనంగా బేతాళ స్వామికి ఎడ్ల బండ్లతో ఐదుసార్లు ప్రదక్షిణాలు

అందోల్ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లాలోని రెండో అతిపెద్ద జాతర అయిన మెదక్ జిల్లా అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలో పలు విధులు గుండా ఎడ్ల బండితో ప్రదక్షిణాలు బయలుదేరి ఊరేగింపుగా వెళ్తుండగా గ్రామంలో ఎక్కడ చూసినా ఎడ్ల బండ్లులతో చూడ చక్కని ప్రదర్శనాలతో చూడదగిన విశేషంగా మారాయి.బేతాళ స్వామికి భక్తులు ఘనంగా ఎడ్ల బండ్లతో గుడి చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణాలు చేశారుఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తమ తమ బండ్లతో గ్రామ పురవీధుల గుండా బేతాళ స్వామికి స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాలు, భజనలలు, శివసత్తులతో బేతాళ స్వామి ఆలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణలు చేసి భక్తులు బేతాళ స్వామికి ఎడ్లబండ్లతో తమ మొక్కులను తీర్చుకున్నారు.ఉత్సవాలను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర బీదర్ జహీరాబాద్ సంగారెడ్డి మెదక్ సిద్దిపేట్ నిజాంసాగర్ నిజామాబాద్ నిర్మల్ ఆరూర్ తదితర చుట్టుప్రక్కల ప్రాంతాల యువతి యువకులు మహిళలు ప్రజలు భారీగా తరలివచ్చారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అకాల వర్షాలు పడే సమయం ఉంది కాబట్టి రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యం కుప్పలపై తార్పాన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,ఎమ్మార్వో ఎం విజయ్ కుమార్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరా వినోద మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమరి గిరిబాబు,ఆర్ ఐ జాని షరీఫ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్,బొబ్బిల సందీపా రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య దేశపాక లతా రాజేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,కోమటిరెడ్డి రామిరెడ్డి,ఏద్దులపురీ కృష్ణ,అద్దెల లింగారెడ్డి, సిలువేరు శేఖర్,ఏళ్ల చంద్రశేఖర్, కొసనం అశోక్, రెముడల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తులకు అన్నదానం నిర్వహించిన పూర్వ విద్యార్థులు

అందోల్ ఏప్రిల్ 7( విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రసిద్ధి చెందిన శ్రీ బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం మంగళవారం పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమాజానికి సేవ చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని అల్లాదుర్గం ప్రభుత్వ పాఠశాలలో 1996..97 పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. జిల్లాలో పేరుగాంచిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఎడ్లబండ్ల ప్రదర్శన సందర్భంగా భక్తులకు , రాగి జావా, వాటర్ ప్యాకెట్లు,, తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న చదువులకు సార్థకత చేకూర్చుకుంటూ ముందుకు వెళ్తామని, ఒకరి కోసం ఒకరు తోడుగా ఉంటూ స్నేహితులం అందరం కలిసికట్టుగా ఉంటూ ఇతరులకు సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రహ్మం, సిద్దేశ్వర్ , వీరేశం ,అరవింద్, బేతయ్య ,ఉమారాణి మమత, వీణ ,లావణ్య, నీరజ, కరుణ, సరస్వతి ,తదితరులు పాల్గొన్నారు

# ఆన్ లైన్ పద్దతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలి

**- ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణ**

**-ఆన్లైన్ లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు,**

**-అధికారులు, సిబ్బంది**

**ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యత వహించాలి,**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



అచ్చంపేట ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లాలోని ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా మాత్రమే మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పద్దతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలని, దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు.

మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల, వంగూరు మండలాల్లోని మొల్గర, పెదాపూర్, ఉల్పర గ్రామాల్లో కొనసాగుతున్న ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకం, తరలింపు విధానాలను పరిశీలించి, అక్కడి అధికారులతో పాటు ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ఇసుక రవాణా పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి ఇసుకను తరలిస్తున్నదీ స్పష్టంగా నమోదు కావాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, రాత్రి వేళలో తాను సీసీ కెమెరాల్లో రికార్డు పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్ అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తవ్వకాలు లేదా రవాణా చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. అధికారులే నియమాలు ఉల్లంఘించినా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక పంపిణీ జరిగితే పారదర్శకత పెరిగి, అక్రమాలు తగ్గుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ ల నుండి ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పద్దతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

“మన ఇసుక -- మన వాహనం” పోర్టల్‌లో నమోదు చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్, ప్రతి దశలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ వెంట ఉప్పునుంతల, వంగూరు మండలాల రెవిన్యూ, పోలీసు, మైనింగ్ శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# మావోయిస్టుల రహిత ప్రాంతంగా కర్రెగుట్టలు: డిజిపి శివధర్ రెడ్డి

వెంకటాపురం (ములుగు), ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ములుగు జిల్లాలోని కర్రేగుట్టల ప్రాంతం మావోయిస్టుల రహిత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి .శివధర్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం జిల్లాలో పర్యటించిన ఆయన, పాములూరు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల ప్రగతికి బాటలు వేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... కర్రేగుట్టలపై మావోయిస్టుల ప్రభావం శూన్యమని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాయని భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే పాములూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి ఉపాధి కోసం ఒక ఆటోను, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రేగుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇక్కడికి వచ్చే పర్యాటకులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలనలో పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య మెరుగైన సమన్వయాన్ని పెంచేందుకు ఒక ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు.



అనంతరం వెంకటాపురం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా “అరైవ్ అలైవ్” అనే అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 3000 మంది పాల్గొన్న ఈ సభలో డిజిపి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే ఏదీ మిన్న కాదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేయడంతో పాటు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, వాహనదారుల ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు.డిజిపి బి.శివధర్ రెడ్డి పాములూరులోని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్ఓబీ)ని సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ఆయన ముఖాముఖి మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో జవాన్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి, మావోయిస్టు రహిత ప్రాంతంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక భద్రతను పటిష్టం చేయడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

మొరమురులో మహిళా నర్సరీ ప్రారంభం

అటవీ పెంపకంలో మహిళల భాగస్వామ్యం భేష్

అనంతరం మొరమురు గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నర్సరీని డీజీపీ శివధర్ రెడ్డి, రాష్ట్ర పిసిసిఎఫ్ సువర్ణతో కలిసి ప్రారంభించారు. అటవీ విస్తరణలో మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. నర్సరీ కార్యకలాపాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ సమన్వయంలో జరిగిన ఈ పర్యటనలో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్, ఎస్ఐబి ఐ జి పి సుమతి, సిఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ , సిఐలు ఎస్సైలు లు పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం - ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తుంగతుర్తి ఏప్రిల్ 7( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో రైతులను అన్ని రంగాలలో ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రైతు బీమా ద్వారా అనుకోని ప్రమాదాల్లో కుటుంబాలకు భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, ఎరువులు-విత్తనాల సరఫరా వంటి చర్యల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులకు అండగా నిలుస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు మాత్రం వాస్తవాలను వక్రీకరిస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు.రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తాసిల్దార్ దయానందం ఎంపీడీవో శేషు కుమార్ ఏ డి ఏ రమేష్ బాబు కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎస్ కే బడే సాబ్ సీఈవో యాదగిరి మరియు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి ఆర్థిక భరోసా

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- కుత్బుల్లాపూర్‌లో లబ్ధిదారులకు కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేత**

**- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్(జవీ=ఫీ) ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలు భారీ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారు హన్మంతన్నను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్సల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

లబ్ధిదారులు -- మంజూరైన సాయం:

సూరారం కాలనీకి చెందిన ఎస్. అన్నపూర్ణకు రూ. 45,000

గురుమూర్తి నగర్‌కు చెందిన మహమ్మద్ అజరుద్దీన్‌కు రూ. 50,000

లాల్ బహదూర్ నగర్‌కు చెందిన గెహ్లావుట్ ఘనశ్యామ్‌కు రూ. 60,000

సుభాష్ నగర్‌కు చెందిన కర్రోలు భారతి కు రూ. 60,000

వెంకటేశ్వర కాలనీకి చెందిన బొంతి కుమారికి రూ. 60,000

క్రిషి కాలనీకి చెందిన ముక్కర్ల హరీష్‌కు రూ. 37,500

షాపూర్ నగర్‌కు చెందిన గార్డన్ జ్యోతికి రూ. 60,000

ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వైద్య చికిత్సలో గొప్ప భరోసా అందిస్తున్నదని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయాలతో జ్ఞాన విప్లవం

**జిహెచ్ఎంసి పరిధిలో గ్రంథాలయాల ఏర్పాటుకు విజ్ఞప్తి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సానుకూల స్పందన, జ్ఞానం, మానసిక స్థైర్యానికి గ్రంథాలయాలే ఆధారం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన విస్తరణకు, వ్యక్తిత్వ వికాసానికి కీలక పాత్ర పోషిస్తాయని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని డివిజన్లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు మనోవిజ్ఞాన పెంపుకు నిలయాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని గ్రంథాలయాల్లో గడిపితే, విషయ పరిజ్ఞానం పెరగడంతో పాటు మానసిక స్థైర్యం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా యువత మంచి మార్గంలో ముందుకు సాగుతారని సూచించారు. బిఆర్ఎస్ నాయకుల వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, గ్రంథాలయాల ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, విక్రమ్ రెడ్డి, కేశవ్ యాదవ్, యోగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం.

**-ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు......**

బాన్సువాడ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర). జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బాన్సువాడ మండల పరిధి లోని బొర్లం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ బాలికల పాఠశాల నందు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణ పై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య అధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమాని కి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ మధుకర్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణం గా జరిగే ప్రమాదాల ను నివారించేందు కు ట్రాఫిక్ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. అలాగే వారు మాట్లాడుతు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉ ండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో భాగ స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 ఏప్రిల్ 2026: కల్వకుర్తి పట్టణానికి చెందిన శ్రావణ్ కుమార్ గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆయన నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు ఎజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, శివ, అఖిల్, దున్న సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ఏప్రిల్ 7( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లకు మొబైల్ ఫోన్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సూపర్వైజర్లు, టీచర్లకు మొబైల్ ఫోన్లు అందించడం ద్వారా డిజిటల్ సేవలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతమవడంతో పాటు సమాచార మార్పిడి సులభతరం అవుతుందన్నారు. అంగన్వాడీ సేవలందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం పై నమ్మకం ఉంచి అంగన్వాడీ కార్యకర్తలు మరింత సమర్థవంతంగా సేవలందించాలని కోరారు.అనంతరం వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎమ్మార్వో దయానందం, ఎంపీడీవో సతీష్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాడు సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీడీపీఓ శ్రీజ, అంగన్వాడీ టీచర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ గైనకాలజిస్ట్‌గా

# డాక్టర్ అన్నపూర్ణకు పురస్కారం

**- గజ్వేల్ ఆసుపత్రిలో రికార్డు స్థాయి ప్రసవాలు నిర్వహించినందుకు గౌరవం**

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

గజ్వేల్, 07 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) :ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారాలలో భాగంగా, గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. డాక్టర్ అన్నపూర్ణ గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా సేవలు అందిస్తూ, రికార్డు స్థాయిలో అత్యధిక సంఖ్యలో ప్రసవాలు (డెలివరీసు) నిర్వహించినందుకు గాను ఉత్తమ గైనకాలజిస్ట్ గా ఎంపికయ్యారు. అలాగే సిద్దిపేట జిల్లాలో డి.సి.హెచ్.ఎస్ మెడికల్ సూపరింటెండెంట్‌గా ఆమె అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం కేవలం నా ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు, సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. వారందరికీ ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం వల్ల తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేస్తానని, సిద్దిపేట జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.

# ఉచిత వైద్య శిబిరంతో పేదలకు ఆరోగ్య భరోసా

**- ఎమ్మెల్యే వివేకానంద్**

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం, మందుల పంపిణీ, శివాలయ నిర్మాణ పనుల పరిశీలన**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం సమాజానికి గొప్ప సేవ అని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం 129వ డివిజన్ పరిధిలోని సూరారం సంజయ్ గాంధీ నగర్‌లో మారుతి మెడికల్ హాల్ వద్ద పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పుప్పాల ఫౌండేషన్ డైరెక్టర్ పుప్పాల భాస్కర్, డివిజన్ నాయకులు చేస్తున్న సేవలను అభినందించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ శిబిరాన్ని నిరుపేదలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం బస్తీలో నిర్మాణంలో ఉన్న హరి హర క్షేత్రం శివాలయ పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, నాయకులు పోలే శ్రీకాంత్, సిద్దిక్, మధుమోహన్, ఫెరోజ్, సాజిత్, ప్రశాంత్, బషీరుద్దీన్, ప్రభుదాస్, రవి, ముకుందం, హేమలతా రెడ్డి, లావణ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**-రక్తదాన శిబిరం ద్వారా 32 యూనిట్ల సేకరణ**

**-ఆర్.ఎం.వో డాక్టర్ రాము**



గజ్వేల్, 07 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆర్.ఎం.వో డాక్టర్ రాము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.వో డాక్టర్ రాము మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, అన్ని దానాల కంటే ప్రాణదానం మిన్న అని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సల సమయంలో మరియు ప్రసవ సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారిని కాపాడటానికి ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, కేవలం దానం ద్వారానే సేకరించగలమని చెబుతూ, రక్తదానం సురక్షితమైనదని మరియు ఆరోగ్యకరమైనదని ఆయన అవగాహన కల్పించారు. నేటి శిబిరంలో మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమార్ స్వామి మాట్లాడుతూ ప్రజల్లో రక్తదానంపై ఇంకా అవగాహన పెరగాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ తరపున రక్తదాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.వో-2 డాక్టర్ ప్రణీత, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ భవాని, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుమన్, హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ దేవేందర్, నర్సింగ్ ఆఫీసర్లు బాలకిషన్, శ్రీనివాస్, నవీన్, ల్యాబ్ టెక్నీషియన్లు రాజు, కరుణాకర్, గౌతమ్, మహేందర్, నజీర్ అహ్మద్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఆరోగ్యమిత్ర సురేందర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, అపర్ణ హస్తం ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు దొంతుల సత్యనారాయణ, దూబకుంట లచ్చాలు, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, ఇతర పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోసిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి..

**- ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుంది-ఎమ్మెల్యే కనకయ్య..**

**-ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులో ఉన్న పంపిణి చేస్తున్నాం...**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య వెల్లడి..**



ఇల్లందు, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట ప్రజా ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెతృత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేరిట ఇల్లందు ఎమ్మెల్యే కార్యాలయం నందు పంపిణి చేస్తున్న సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఇల్లందు మండలం,టౌన్ కు చెందిన 103మందిలి లబ్ధిధారులకు 33,16,500 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిధారులకు పంపిణి అందచేశారు. ఈ కార్యక్రమంలోఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబబు, మున్సిపాలిటి చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర, డానియల్ ,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,గందె సదానందం,సర్పంచులు వల్లాల మంగమ్మ,పాయం స్వాతి,బానోత్ శారద,పాయం లలిత,బొడా కిషోర్,అరెం ప్రియంకా,ఈసం బాలక్రిష్ణ,బానోత్ లక్ష్మి శ్రీను,ఉప సర్పంచులు అరెం కిరణ్,ధారవత్ చంద్రశేఖర్,అజ్మీర వంశీ, మునావర్,చిల్లా విజయభారతి శ్రీనివాస్,రాధ కమల్ కోరి,రేఖ స్వరుపా రవి శంకర్,నీరుడు ఉపేంద్రశివలాల్,ఉల్లింగ విజయలక్ష్మి సతీష్, ఎండి జాఫర్,కొర్లపాటి కిరణ్,నాయకులు తాటి భిక్షం,మూతి క్రిష్ణ,కిన్నెర నర్సయ్య,కాకటి భార్గవ్,చెనిగరపు రమేష్,ఈసం లక్ష్మణ్,గలిపల్లి స్వరూప,మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,బండి ఆనంద్,దండుగుల శివ,తదితరులు పాల్గొన్నారు.